---

చిటపట చినుకులు పడుతూ ఉంటే చెలికాడే సరసన ఉంటే ....

చెట్టాపట్టగా చేతులు పట్టి చెట్టు నీడ కై పరుగెడు తుంటే

చెప్పలేని ఆ హాయి ....ఎంతోవెచ్చగ ఉంటుందోయి చెప్పలేని ఆ హాయి ....ఎంతోవెచ్చగ ఉంటుందోయి...

ఉరుములు ఫెళఫెళ ఉరుముతు ఉంటే మెరుపులు తళ తళ మెరుస్తు ఉంటే

మెరుపు వెలుగులో..... చెలి కన్నులలో... బిత్తర చూపులు కనబడుతుంటే

చెప్పలేని ఆ హాయి ....ఎంతోవెచ్చగ ఉంటుందోయి... చెప్పలేని ఆ హాయి ....ఎంతోవెచ్చగ ఉంటుందోయి...

కారుమబ్బులూ కమ్ముతు ఉంటే............కమ్ముతు ఉంటే

కళ్ళకు ఎవరూ కనబడకుంటే...............కనబడకుంటే ఆ....

కారుమబ్బులూ కమ్ముతు ఉంటే............కమ్ముతు ఉంటే ఓ....

కళ్ళకు ఎవరూ కనబడకుంటే...............కనబడకుంటే

జగతిని ఉన్నది మనమిద్దరమే అనుకొని హత్తుకు పోతుంటే

జగతిని ఉన్నది మనమిద్దరమే అనుకొని హత్తుకు పోతుంటే................( చెప్పలేని )

చలిచలిగా గిలి వేస్తుంటే .............ఆహ్ హ్ ......హ గిలిగింతలు పెడుతూ ఉంటే ..................ఓహొా........ఒహొా

చలిచలిగా గిలి వేస్తుంటే .............ఆహ్ హ్ ......హ గిలిగింతలు పెడుతూ ఉంటే ..................ఓహొా........ఒహొా

చెలి గుండియ లో రగిలి వగలే చెలి గుండియ లో రగిలి వగలే...చలి మంటలుగా అనుకుంటే................

.( చెప్పలేని)

www.telugulyrics.org